# టోపీ

"నీ మాట కడ్డొస్తున్న! ఈ మద్దిన మావుఁదిరుపది కొండ కెల్లినా వండీ!

"ఏడు గొండల ఎంకన్నకి మా బొట్టెడి పుట్టెంట్రికలు మొక్కిందండి మా ఆడోల్లు.

"దిరుపదిల మా  బామ్మరిది వుజ్జోగవండి.

"అంచాత బయం నేదండి!

"ఆమద్దిన ఆడు మా వూరొచ్చినాడండి!

"మా బొట్టెడిని సూసి యీడికేటి మూరెడి పిలకేత్తన్నారు ఆడదానిలా. యీడి కింకా పుట్టెంట్రికలు దీపించనేదేటి అని ఆడి అప్పని కూకలేసినాడండి!

"ఎంకన్న మొక్కని ఆడికి ఎరిక నేదండి.

"మా ఆడోల్లు సెప్పేసినోరండి.

"మరింకేటి ఆలీసం! నాను ఎల్తన్నానుగదా నాతో బయలెల్లండి అనీసినాడండి.

"ఆడితో  బయలెల్లీడానికి నా సెయ్యి తీరనేదండి.

"పొలంల  సేని వుండిపోనాదండి. కల్లంల దోలాలండి.

"సావుకారోడు సెరుకు సొమ్మియ్యాల, వోరందినాలు బడుద్ది నెక్కలు సూడాల అన్నాడండి.

""సేతల సొమ్ములు లేందీ దూరాబారం ఎలా బయలెల్లీడవండి.

"అమాస ఎల్లినాక బయలెల్తావన్నా వండి.

"మావోడికి సెలవ నేదండి.

"ఆడు సొరిజీలు కట్టి టిక్కట్టులు దీసినాడండి. మడిసికి రెండొందలయిందండి ఆరుగురివండి మా బొట్టెడు గాకండి.

“ముగ్గురు మొగోల్లండి, ముగ్గురు ఆడోల్లండి.

“మా అమ్మా, అయ్యా, మా అప్పా, బావ, నాను. మా ఆడోల్లండి. మా బొట్టిడికి సారిజీ నేదండి. ఆడు జబరు గుండడండి! అరిపిగ వుంటాడండి.

“మీరు అమాసెల్లిన ఆదోరంనాడు బయలెల్లండి. ‘సీపిరిపల్లీల’ బండెక్కాలసందేల దిరుపదిబండి. నాను మేట్టరుబావుకి సెప్పేను. అరు బండికాడ కొచ్చి బండిల మీకు కూకబెడతరు. బయం నేదు. సోమారంనాడు సందేలకు బండి దిరుపదిల సేరతాది. నానుబండికాడ కొచ్చి దింపుతాను. మద్దిన దిగీకండి. ఆదోరం రేతిరికి, సోమారం మద్దేన్నానికి పులిగోరన్నం మూటట్టుకోండి బండిల దిండానికి. పక్క సుట్టలు దీసుకురాకండి. బండిల పరుపుబల్లలుండాయి. ఆటిల దొంగోవచ్చు. బండిల కుడిసేతేపు మూడు, ఎడం సేతేపు మూడు-మొత్తం ఆరు పరుపుబల్లలకు దిరుపది వొరకూ సారిజీలు కట్టినాను. అయి మనవేను. ఆటిల యింకోడిని కూకోనీరు.

“మీ పెట్టిలు యాదస్తుగా సూసుకోండి అని యివరాలు సెప్పి ఎల్లిపోనాడండి.

“నీ కబద్దవుఁ, నాకు నిజఁవండి! మావు పుట్టి బుద్దెరిగి రెయిలు బండి ఎక్కనేదండి.

“అమాసెల్లిన ఆదోరంనాడు బయలెల్లినావండి.

“సీపిరిపిల్లీ టేసను నాలుగు కోసులండి. మాగూడు బండి ఏసినావండి.

“మేట్టరుబావుకాడకు వుత్త సేతల్త ఎల్తే బావోదని మా సెట్టున గాసిన పనసపండొట్టుకెల్లినావండి.

“అరు సంబరపడిపోయేరండి.

“బండి రాగానే ఆ బావు పెట్టీల గూకోపెట్టి టీటీ బావుకి అప్పసెప్పినాడండి. టీ.టీ. బావుమమ్మల్ని దోలుకబోయి ఇయి మీ బరుతులు అన్నాడండి. మావు ఆరుగురివండి. మరి సెరోపక్క రెండేసి బల్లలే వున్నాయండి. కిందోటండి, పైన వోటండి. రెండు పరుపు బల్లలు లేవండి.

“నాను పల్లకోనేదండి. టి.టి. బావూ, మావు ఆరు పరుబ్బల్లలికి సారిజీలు కట్టేం. యీడ సెరికోయేపు రెండేసి వున్నాయి అన్నానండి. టి.టి. బావు సెడ్డ మంచోడండి. నవ్వేసినాడండి. మీ ఈపెనకాలొకోకటి ఉంది నెగండి సూపిత్తానని ఎనక బల్ల నెగేసి గొలుసు లంకెట్టేడండి. ఇయి మీరు దొంగున్నప్పుడే నేపాల. నేకుంటే కూకోనేరు అని లంకె యిడదీసీ సినాడండి. దార్ల నీకు ఇజానరం పైడితల్లమ్మోరండి. సిమ్మాసెలం సిమ్మాద్దిరి అప్పన్నండి. యిసాపట్నం కనకమాలచ్చిమి, అనకాపల్లి నూకాలమ్మ అన్నోరం సత్తెనారాయన, బెజాడ కనకదురగమ్మ తగల్తాదండి.

“ఈటన్నింటికీ బండిలో కూకోనే దన్డవెట్టీయాలండి. బండి దిగి ఎల్లేవో అంతేనండి. నూవు

దిగబడిపోతావండి, బండి ఎల్లిపోతదండి. దిరపదిల మా బామ్మరిది బండికాడకొచ్చి దింపీనా బస్సుల గొండ మీదకు ఎల్లి నాడిజీ దీసుకున్నావండి. రేతిరి తిండి దిని గొంగున్నావండి సుక్క బొడవనేదండి. నెగ్గొట్టేసినాడండి. పలకర్రసేసి బయలెల్లండి-అలీసం అయిపోతన్నాదని సిందులు దొక్కేసినాడండి.

"మా బొట్టెడి పుట్టెంట్రికలు దీపించి గుండీల తానం చేసినావండి. మావోడు గుల్లోకి పెసలుగా దీసుకుబోయి సూపింసీసినాడండి. నేకుంటే నువు సందేలవొరకూ లోని కెల్లనేవండి. అంత దొమ్మీగుందండి. వయికుంటవేనండి. రెండు కల్లుసాలవండి సూడాలంటే పెసాదాలు, పటాలు, పట్టుతాల్లు, గాజులు కొన్నావండి. వూర్ల పెజలకు పంచాలండి. ఇంకేటి కొనాలని నూస్తన్నావండి.

"తాతేడీ అన్నాడండి మా బొట్టెడు.

"మా బామ్మరిది సుట్టూ నూసి, అమ్మా! అయ్యేడి! అని అడిగీసినాడండి. నాను సూడనేదు అందండి. అప్పా! నువు సూసినా వేటని మా ఆడోల్లని అడిగినాడండి. ఆ దేవయిపోయినాడో ఎవరూ సూడనేదండి. దొమ్మీల సిక్కడిపోనాడండి. మీరు ఈడనే కూకోండి నే బోయి సూసొత్తానని మా బామ్మరిది ఎల్లి ఎతికొచ్చి అవుపడనేదు. మిమ్మల్ని నాడిజీల దింపేసి నా నెల్లినల్దిక్కల ఎతకతని మమ్మల్ని నాడిజీల ఒగ్గేసినాడండి.

"మా ఆడోల్లు అల్లమ్మ సోక వెట్టీసుకున్నారండి. ఆడు దిరిగొచ్చే వొరకూ గంగ ముట్టవన్నారండి.

ఆడు సంటాడేటి తప్పడిపోడానికి. ఏటైనా కొండానికో ఇంతలు సూడ్డానికో ఎల్లి వుంటాడు. ఆడే వొత్తాడు పల్లకుండండని గసిరీసినాడండి మా అయ్య. నాను బోయి ఎతకత అన్నానండి. మా ఆడోల్లు వొప్పనేదండి.

"నీకేటి దెలుసు. నువు కూడ దొమ్మీల దిగబడిబోతవు. మనోడు ఎల్లినాడు గదా ఆడే దీసుకొత్తాడనీసినారండి. మావోడు మద్దేన్నంవొరకూ ఎదికి పోలీసు టానాలో సెప్పి మైకీలో సెప్పించీనాడండి. సిసకు టోపీల దుకానంలో దొరికాడండి. మా ఆడోల్లు ఆడితో కయ్యానికి దిగేరండి. మరి దిగిరెటంటండి, మేం బెంగడిపోయి ఆడొచ్చేవరకూ తిండి దినలేదండి. ఆడికాడ సిక్కంల రెండే లున్నావండి. ఆటికోసం ఎవురేనా టోపీ ఏసినారని బయవండి. నాను బొట్టెడికి టోపీ గొందావని ఎల్తే నన్ను ఒగ్గేసి ఎల్లిపోనారు. మీకోసం నేను అడనే గూకున్నా మనోడొచ్చేవరకూ అన్నాడండి.

"మనవొడి గుండికి టోపీ ఎట్టి సూసిసరిపోనాది. సక్కగుంది టోపీ అని మురిసిపోనాడండి'

**(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 23-8-1995)** ✪